అర్ధరాత్రి కేబుల్‌బ్రిడ్జిపై ప్రమాదం

- ఇద్దరు యువకులను ఢీకొట్టిన కారు
- ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

మోతీనగర్ / మాదాపూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): సెల్ఫీ సరదాకి తోడు నిర్లక్ష్యం.. మితిమీరిన వేగం వెరసి ఒక నిండుప్రాణం బలయింది. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మాదాపూర్‌లోని కేబుల్‌బ్రిడ్జి వద్ద జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. నగరానికి చెందిన ఎస్.అనిల్‌కుమార్, కే.అజయ్ స్నేహితులు. శుక్రవారం అర్ధరాత్రి 12.30 సమయంలో ద్విచక్రవాహనంపై కేబుల్‌బ్రిడ్జి మీదకు వెళ్లారు. కేబుల్‌బ్రిడ్జిపై ద్విచక్ర వాహనాన్ని ఆపి సెల్ఫీ దిగుతుండగా అటువైపు వేగంగా వచ్చిన ఇన్నోవా కారు అనిల్‌కుమార్, అజయ్‌ని బలంగా ఢీకొట్టింది. ఆపై అనిల్‌కుమార్ పైనుంచి కారు దూసుకుపోయింది. ఈ విషయాన్ని అక్కడే గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు చూసి గాయపడిన వారిని హుటాహుటిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలు కావడంతో అనిల్‌కుమార్(27) చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్వల్పంగా గాయపడ్డ అజయ్ ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. ఈ విషయమై మాదాపూర్ సీఐ గడ్డం మల్లేష్ శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అతివేగంగా వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదానికి కారణమైన కారు యజమానిని విచారిస్తున్నామని, కారు నడుపుతున్న డ్రైవర్ కారుతో సహా పరారీలో ఉన్నాడని తెలిపారు. కేబుల్ బ్రిడ్జిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాలకు సెల్ఫీలు కూడా ఒక కారణమని తెలిపారు.

శోకసంద్రంలో మృతుడి కుటుంబం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన సాక అనిల్‌కుమార్ కుటుంబం బతుకుదెరువు కోసం వచ్చి మాదాపూర్ సమీపంలోని పర్వత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. అనిల్‌కుమార్‌కు రెండు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇతడికి భార్య వృద్ధులైన తల్లి తండ్రులు ఉన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం అనిల్‌కుమార్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కుటుంబం మొత్తం అనిల్ సంపాదన మీదే ఆధారపడి జీవిస్తుంది. అనిల్‌కుమార్ అకాల మరణంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది.



అనిల్ కుమార్(ఫైల్)


చికిత్స పొందుతున్న అజయ్


మాట్లాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

అంబేడ్కర్ జయంతికి ఏర్పాట్లు చేయండి

పంజాగుట్ట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా జీహెచ్ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సహడియోరావును పంజాగుట్ట డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీ సభ్యులతో కలిశారు. ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పంజాగుట్టలోని అంబేడ్కర్ విగ్రహం, ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయనను చెన్నయ్యతో పాటు కమిటీ సభ్యులు కోరారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని జోనల్ కమిషనర్ చెప్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాల జేఏసీ వైస్‌చైర్మన్ బూర్గుల వెంకటేష్, పంజాగుట్ట అంబేడ్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు భానుప్రకాష్, ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్, ప్రవీణ్, కుమార్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఎన్నికల ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని స్వీప్ నోడల్ అధికారి అరుణకుమారి పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ సర్కిల్ జీవీకే షాపింగ్‌మాల్‌లో ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'ఐ ఓట్ ఫర్ షూర్' అని రాసిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ఓటర్లను చైతన్య పరిచేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి అరుణకుమారి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. పతి ఓటరు ఓటింగ్‌లో పాల్గొని పోలీంగ్ శాతం పెంచాలని కోరారు. కార్యక్రమంలో స్వీప్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ ఆశా, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ (డీపీఓలు), ఆర్పీలు, విదార్థులు పాల్గొన్నారు.

రామకృష్ణ మఠంలో వేసవి శిక్షణా శిబిరాలు

కవాడిగూడ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణ మఠానికి చెందిన వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ సంస్కార్ 2024 పేరిట నాలుగో తరగతి నుంచి పదో తరగతి చదివే విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్టు మఠం నిర్వాహకులు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. నాలుగో తరగతి నుంచి ఏడో తరగతి చదివే విద్యార్థులకు జరిగే శిక్షణా శిబిరాలు ఈనెల 29 నుంచి ప్రారంభమై మే 10న ముగుస్తాయని పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో సంబంధిత కోర్సు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెంబర్ 91772 32696లో సంప్రదించాలని లేదా రామకృష్ణమఠం కార్యాలయంలో వివరాలు తెలుసుకోవాలని రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోదమయానంద తెలిపారు.




మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు

'గృహజ్యోతి' వల్ల ఉద్యోగాలు కోల్పోయిన బిల్ కలెక్టర్లను విధుల్లోకి తీసుకోవాలి

- యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు

కవాడిగూడ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న గృహజ్యోతి పథకంవల్ల సుమారు 650 మంది విద్యుత్ బిల్‌కలెక్టర్లు ఉపాధి కోల్పోయారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యూనియన్ అధ్యక్షుడు కె.ఈశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శి వి.గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.రమేష్ మాట్లాడారు. గృహజ్యోతి పథకంవల్ల సుమారు 650మంది బిల్ కలెక్టర్లు ఉపాధి పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ కలెక్టర్లందరికీ లేబర్ కమిషనర్ ఇచ్చిన జీవో 11 ప్రకారం స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే 650 మంది బిల్‌కలెక్టర్లకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా డీఈ ఆఫీసులలో పనిచేయడానికి అవకాశం కల్పించి, కమిషనర్ ఇచ్చిన ఆదేశాలప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ సంస్థ యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు కృష్ణయ్య, లక్ష్మయ్య, రమేష్, రాజేశ్వరి, ఆశాలత, సోమేష్‌తదితరులతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ట్యాంక్‌బండ్‌పై అన్నమాచార్య విగ్రహం వద్ద భక్తిగీతాలను ఆలపిస్తున్న పద్మశ్రీ డాక్టర్ శోభరాజు తదితరులు

భక్తిశ్రద్ధలతో మహానగర సంకీర్తన

కవాడిగూడ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య సంకీర్తనలకు ప్రాచుర్యం కల్పించి ప్రతిఒక్కరిలో భక్తి బావాన్ని పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు పద్మశ్రీ డాక్టర్ శోభరాజు అన్నారు. 521వ అన్నమాచార్య ఆరాధన(అన్నమాచార్య వర్ధంతి) ఉత్సవాల్లో భాగంగా అన్నమాచార్య భావనా వాహిణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం 6 గంటలకు చిక్కడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి నగర సంకీర్తన ప్రారంభమై ఉదయం 7 గంటల వరకు ట్యాంక్‌బండ్‌పై ఉన్న అన్నమాచార్య విగ్రహం వరకు డాక్టర్ శోభరాజు శిష్యబృందంతో భక్తి గీతాలు ఆలపిస్తూ చేరుకున్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అన్నమాచార్య భక్తిగీతాలను ఆలపించారు. మహానగర సంకీర్తన ప్రతి సంవత్సరం శోభరాజు శిష్య బృందం నిర్వహిస్తోందన్నారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కవి సమ్మేళనం



హైదరాబాద్, నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. కేవీ రమణాచారి, ముఖ్య అతిథిగా ఎం. వేనుధర్‌రెడ్డి, వీఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. - ఫొటో: ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్

మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న లారీ

పంజాగుట్ట, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): నల్గొండ జిల్లా నుంచి సిమెంట్ లోడుతో మహారాష్ట్ర వెళ్తున్న లారీ అదుపు తప్పి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎదురుగా మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దేవరకొండకు చెందిన రాములు టీఎస్05యూఎఫ్ 1299 నంబర్ గల భారీ లారీలో నల్గొండ జిల్లాలోని ఓ సిమెంట్ పరిశ్రమలో సిమెంట్‌లోడుతో మహారాష్ట్రకు బయలుదేరాడు. పంజాగుట్ట ప్రధాన రహదారిలో వెళ్తుండగా తెల్లవారుజామున అదుపు తప్పి మెట్రో పిల్లరు(1108)ను ఢీకొట్టాడు. లారీ ఎడమవైపు భాగం ధ్వంసమైంది. ప్రమాదం తప్పింది. ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లారీలో లోడు ఎక్కువగా ఉండడంతో రాత్రి వరకు ప్రధాన రహదరిపైనే ఉంది. లారీ డ్రైవర్ రాములును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిద్రమత్తులో ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.



మెట్రో పిల్లరును ఢీ కొన్న లారీ

'ఐఆర్ఎస్ అధికారిని.. ఉచితంగా మసాజ్ చేయండి'

బంజారాహిల్స్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఐఆర్ఎస్ అధికారిని.. ఉచితంగా మసాజ్ చేయండి అంటూ హుకూం జారీ చేసిన నకిలీ అధికారిపై పోలీసులు కేసు నమోదు చేశా రు. ఫిలింనగర్ బాది వెల్‌నెస్ స్పాకు ఈనెల 5న ఓ వ్యక్తి వచ్చాడు. తన పేరు వీఎస్ భరత్‌భూషణ్ అని చెప్పాడు. తాను ఐఆర్ఎస్ అధికారినని ఇన్‌కంటాక్స్ శాఖలో జాయింట్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నాని పరిచ యం చేసుకొని తనకు ఉచితంగా స్పా సేవలు అందించాలని హుకూం జారీ చేశాడు. అక్కడ ఉన్న సిబ్బంది ఇదే విషయాన్ని యజమాని దృష్టికి తీసుకెళ్లారు. యజమాని వాకబు చేయగా అలాంటి అధికారి లేడని తేలింది. అసలు విషయం బయట పడుతుందని భరత్‌భూషణ్ అక్కడి నుంచి పారిపోయాడు. వచ్చింది నకి లీ అధికారి అని తెలియడంతో స్పా ఉద్యోగులు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం

రవీంద్రభారతి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఉగాది సందర్భంగా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారికి పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమని వక్తలు అన్నారు. శనివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో అక్షజ్ఞ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.కె.చూడామణి, నటి సన, సౌజన్య శ్రీనివాస్, శీవల్లీ శర్మ, భారాజు పద్మినిలకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. ఈకార్యక్రమానికి అతిథులుగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్ పర్సన్ దీపికారెడ్డి, నటుడు గుండు సుదర్శన్, సీవీఎల్ నరసింహారావు, బ్నిం, కిన్నెర రఘురామ్, ఎస్.లక్ష్మీ, దైవజ్ఞశర్మ తదితరులు హాజరై పురస్కారగ్రహీతల్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షజ్ఞ పబ్లికేషన్స్ పుస్తకాలను సమాజానికి అందించడంతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వారిని సత్కరించుకోవడం మంచి పరిణామమన్నారు. ఇలాంటి వేడుకలు మరిన్ని జరగాలని అన్నారు. తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగదీశ్వర్, తదితరులు

హైదరాబాద్‌లో జాతీయ మాస్టర్స్ గేమ్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): పాన్ ఇండియా ఫెడరేషన్ కప్ జాతీయ మాస్టర్స్ గేమ్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యమివ్వనుంది. శనివారం ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవన్‌లో ఈ క్రీడల పోస్టర్‌ను రాష్ట్ర ఒలింపిక్ సంఘం కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ ఆవిష్కరించారు. మే 22నుంచి 24వ తేదీ వరకు ఈ పోటీలను ఎల్బీ స్టేడియం, కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించనున్నారు. అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్, పికెల్‌బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్, జగన్‌మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

బంజారాహిల్స్/ బోరబండ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జూబ్లీహిల్స్ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కార్యకర్తలతో కలిసి టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఎలా ఆవిర్భవించింది.. లక్ష్యాలను వివరించారు. అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను కార్యకర్తలతో కలిసి చర్చించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం. శ్రీనివాస్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్‌కాలనీలో జరిగిన వేడుకల్లో బీజేపీ జాతీయ మహిళా మోర్చ కార్యనిర్వాహక సభ్యురాలు వి.పద్మ, సీనియర్ నాయకులు బంగారు లక్ష్మణ్, బంగారు శృతి పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

- బోరబండలో డివిజన్ పరిధిలోని 13 పోలింగ్ బూత్‌లలో శనివారం బీజేపీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు పార్టీ జెండ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీష్, కుమార్ నాయక్, గణేష్, భాస్కర్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


జూబ్లీహిల్స్‌లో కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

రణదివే ఆశయాలను కొనసాగిస్తాం

పంజాగుట్ట/ బోరబండ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించుదాం... సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దామని సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు రాపర్తి అశోక్ అన్నారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా శనివారం యూసుఫ్‌గూడ బస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముంబైలో జన్మించిన ఆయన బ్రిటిష్ వారిపై, ముంబైలో టెక్స్ టైల్, తదితర కంపెనీల్లో కార్మిక హక్కుల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై, నిరుద్యోగం మీద, మహిళలకు సమాన వేతనం కల్పించే విధంగా కార్మిక సంఘాలను ఐక్యం చేసి సీఐటీయూను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు జె.స్వామి, ప్రసాద్, రమణ, పుల్లయ్య, జగదీష్ తిరుపాలు సందీప్, జితిన్, పాపారావు, కార్మికులు పాల్గొన్నారు.

- సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు రాపర్తి అశోక్ ఆధ్వర్యంలో శనివారం యూసుఫ్‌గూడ అడ్డాలో కార్మికులు బీటీ రణదివే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ప్రసాద్, రమణ, పుల్లయ్య, జగదీష్, తిరుపాల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


బీటీ రణదివే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్మికులు

ఉగాది, వసంత నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

వెంగళరావునగర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ కాలనీలోని షిర్డీ సాయిరాం సంస్థానంలో ఉగాది, శ్రీ రామనవమి వసంత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, చైర్మన్ సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి రఘురాములు తెలిపారు. ఈనెల 9న శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది రోజున సీతారామ చంద్రస్వామి సుప్రభాత సేవ, ఉగాది పచ్చడి పంపిణీ, సాయంత్రం కారంపూడి వెంకటచెన్నకేశవాచార్యులుచే పంచాంగ శ్రవణం, రాత్రి శ్రీరామనవమి ఉత్సవాలకు అంకురార్పణ, 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు శ్రీమద్రాయణ అంతర్గత సుందరకాండ పారాయణం, సామూహిక విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణం, 14న మహాపూర్ణాహుతి, 15న సీతారామ చంద్రస్వామి వారికి నవకలశ స్నపన తిరుమంజనం, స్వామి, అమ్మవారిని వధూవరులు చేయుట, 16న ఎదురుకోలు ఉత్సవం, 17న శ్రీరామనవమి, కల్యాణ మహోత్సవం, సాయంత్రం స్వామి వారి తిరువీధి ఉత్సవం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలనీ వాసులు, భక్తులు పాల్గొనాలని వారు కోరారు.


మజ్జిగను పంపిణీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ట్రస్ట్ చైర్మన్ మహేష్ యాదవ్

చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి

పంజాగుట్ట, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సైఫాబాద్ ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు, ట్రస్ట్ చైర్మన్ మహేష్ యాదవ్, కె.రాజు, చంద్రశేఖర్, ప్రవీణ్ యాదవ్, మనోహర్, రమాదేవి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా సింధూరెడ్డి

మియాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): యువమోర్చా రాష్ట్ర నాయకురాలు కసిరెడ్డి సింధూరెడ్డిని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అదక్షుడు మహేందర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సింధూరెడ్డి మాట్లాడుతూ.. తనను బీజేవైఎం ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


సింధూరెడ్డి

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన మేయర్

- బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల, కార్పొరేటర్లు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పార్టీ ఫిరాయింపుల చర్యలపై ఫోకస్ పెట్టిన మేయర్ ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు ఆరోపించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాలంలో తాగునీటి కష్టాలు, నాలాల పూడికతీత పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మల్కాజిగిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ఎన్నికల పేరుతో పనులు చేపట్టకుండా కొంతమంది జీహెచ్ఎంసీ అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జూన్ వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున నాలా పనుల్లో జాప్యం జరిగితే వర్షాకాలం ప్రజలు తీవ్ర ఇబ్బందుకు పడే అవకాశాలుంటాయన్నారు. కమిషనర్ స్పందించి ఎన్నికల కమిషన్ నుంచి అత్యవసర నాలా పనులకు అనుమతి తీసుకుని వెంటనే టెండర్లు పిలవాలని, మంజూరైన పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదని, సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు అడిగినా ఇవ్వడం లేదని అన్నారు. చేసిన పనుల్లో అవినీతి, అక్రమాలు బయట పడుతాయని అధికారులు వివరాలు బయటికి చెప్పడం లేదంటూ విమర్శించారు. జీహెచ్ఎంసీ ముందున్న నాలాలో సిల్ట్ పేరుకుపోయిందని ఇక్కడే ఇలా ఉంటే గ్రేటర్ వ్యాప్తంగా నాలాల పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. పన్నుల వసూళ్లకు అడ్డురాని ఎన్నికల కోడ్, ప్రజా సమస్యలు తీర్చడంలో మాత్రం అడ్డొస్తుందా అంటూ ప్రశ్నించారు. సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ ఎన్నికల ముందు గత ఎమ్మెల్యేలు హడావిడిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని ఆ పనులు నేటికి ప్రారంభం కాలేదని ఆరోపించారు. మూసాపేట కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ భాగ్యనగరంలో చెరువులు, నాలాలు కాపాడకోకుంటే 2020లో వచ్చిన పరిస్థితులు మళ్లీ వస్తాయంటూ హెచ్చరించారు. చీకటి జీవోలు రద్దుచేసి జోన్ మార్పు చేస్తూ ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల, కార్పొరేటర్లు

బైక్ అదుపు తప్పి ఇద్దరికి తీవ్రగాయాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గచ్చిబౌలికి చెందిన సాకేత్‌కుమార్, కూకట్‌పల్లికి చెందిన సాయిరెడ్డి స్నేహితులు. ఇద్దరూ కలిసి ఈనెల 5న గచ్చిబౌలి నుంచి జూబ్లీహిల్స్ వైపు బైక్‌పై వెళ్తుండగా రోడ్డు నెంబరు-45 కెబుల్ బ్రిడ్జి దిగగానే వాహనం అదుపు తప్పి కింద పడ్డారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిద్దరిని ఆస్పత్రికి తరలించారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


యువతిని ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు

రోడ్డు ప్రమాదంలో యువతికి..

అమీర్‌పేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): దిచక్రవాహనంపై వెళ్తున్న యువతిని మరో వాహనంపై వేగంగా వస్తున్న ఇద్దరు యువకులు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రాజు రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం... నెల్లూరు జిల్లాకు చెంది న ప్రశాంతి (24) నగరంలోని శివబాగ్ కాలనీలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. శనివారం మధురానగర్‌లో ఇంటర్వ్యూ ఉండడంతో ఉదయం 10 గంటలకు తన ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ యువతిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. యువతిని ఢీకొట్టిన యువకుల వాహనం కూడా కింద పడిపోవడంతో ఒకరు గాయపడగా మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనంతో పాటు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



వన్డే టోర్నీ విజేత సీఎఫ్‌సీ

- హైదరాబాద్ ప్లేయర్లకు రూ.5 లక్షల నజరానా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): క్రాస్ కంట్రీ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌కు చెందిన సీఎఫ్‌సీ ఎక్సలెన్స్ అకాడమీ జట్టు విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియాకు చెందిన మెల్‌బోర్న్ క్రికెట్ అకాడమీతో రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను సీఎఫ్‌సీ 2-0తో కైవసం చేసుకుంది. శనివారం ముగిసిన రెండో వన్డేలో సీఎఫ్‌సీ 6 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎఫ్‌సీ 49.4 ఓవర్లలో 277కు ఆలౌటైంది. ఆర్యన్ (71), షానవాజ్ (54) అర్ధ సెంచరీలతో రాణించారు. ఛేదనలో మెల్‌బోర్న్ జట్టు 48.3 ఓవర్లలో 263కు ఆలౌట్ పరాజయం పాలైంది. ఇక, ఇటీవల కాలంలో దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న రోహిత్ రాయుడు, కార్తికేయ, యశస్వి తదితరులకు సీఎఫ్‌సీ వ్యవస్థాపక సభ్యుడు భరణి, ఐసీసీ లెవల్-3 కోచ్ జగదీశ్ రెడ్డి రూ.5 లక్షల నగదు బహుమతిని అందించారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును గెలుచుకోవాలి

● పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్

మారేడుపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో మారేడుపల్లిలోని ఆయన నివాస ఆవరణలో సనత్‌నగర్ నియోజకవర్గ సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ గెలిచారు. అదే ఊపుతో సికింద్రాబాద్ పార్లమెంట్ గెలుచుకోవాలని కోరారు. నగరంలో ఒక్క ఎమ్మెల్యే ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియదు. హైదరాబాద్ నగరంలో బలమైన శక్తిగా బీఆర్ఎస్ ఉందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ సీటు బీఆర్ఎస్ గెలిస్తే కేంద్ర క్యాబినేట్ మంత్రిని ఓడించిన చరిత్ర మనకే దక్కుతుందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... కరెంట్, మంచినీటి ఇబ్బందులు చాలా ఉన్నాయి. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయలేదు, ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై చాలా కోపంగా ఉన్నారు. కేసీఆర్ జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఎంత కోపంగా ఉన్నారో తెలిసిందన్నారు. పద్మారావు గెలుపు కోసం మనం పనిచేయాలి. గతంలో కేసీఆర్ తీసుకు వచ్చిన పథకాలు ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. సనత్‌నగర్ చరిత్రలో ఎన్నడూ జరగనటువంటి అభివృద్ధి జరిగింది. మనమందరం సైనికులుగా పనిచేసి పద్మారావుగౌడ్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు హేమలత, టి.మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్లు రూప, అరుణగౌడ్, కిరణ్మయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీదేవి పోచమ్మ శివలింగాలయ వార్షికోత్సవంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

ఘనంగా శ్రీదేవి పోచమ్మ శివలింగాలయ వార్షికోత్సవం

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు సంజీవయ్యనగర్ కాలనీలోని శ్రీదేవి పోచమ్మ శివలింగాలయ 28వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ఆలయ సభ్యులు అశోక్ యాదవ్, రాజు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో నిర్వహించిన హోమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు జంపన ప్రతాప్‌ను ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, సిద్ధు, వరప్రసాద్, వెంకటేష్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పలుప్రాంతాల్లో నీటిసరఫరా బంద్ ఇబ్బందులు పడ్డ ప్రజలు

బౌద్ధనగర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): శ్రీనివాసనగర్, వారాసిగూడ జలమండలి కార్యాలయ మండల పరిధిలో శనివారం మంచినీటి సరఫరాలో అంతరాయం కలగటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అసలే వేసవికాలం, రంజాన్ మాసం కావటంతో నల్లాల నుంచి మంచినీరు సరఫరా అవుతుందని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురయ్యింది. వారాసిగూడ, బ్రాహ్మణబస్తీ, బౌద్ధనగర్, శ్రీనివాస నగర్, నామాలగుండు తదితర ప్రాంతాల్లో అధికారులు మంచినీటి సరఫరాను బంద్ చేశారు. చాలామంది సాయంత్రం వరకు చూసి మంచినీటిని కొనుక్కుని తెచ్చుకున్నారు. మంచినీటి సరఫరాను నిలిపివేస్తున్నామని అధికారులు కనీసం ముందుస్తు ప్రకటన ఇవ్వకపోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మంచినీటి కొరత ఉందని, రెండురోజులకొకసారి సరఫరా చేసే నీటిని నిలిపివేస్తే ఇంట్లో తాగటానికి కనీసం బిందెడు నీళ్లు కూడ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నీటిసరఫరా బంద్ చేసేటప్పుడు ముందుస్తు ప్రకటన ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

గద్దర్ అంటేనే సామాజిక చైతన్యం

గద్దర్ తనయుడు సూర్యకిరణ్

అల్వాల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాగాయకుడు గద్దర్ అంటేనే సామాజిక చైతన్యమని ఆయన తనయుడు సూర్యకిరణ్ అన్నారు. శనివారం అల్వాల్ అంబేద్కర్‌నగర్, ఓల్డ్అల్వాల్‌లోని అంబేద్కర్, జ్యోతిరావుఫూలే విగ్రహాల వద్ద గద్దర్ అభిమానుల సంఘం, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గద్దర్‌పై కాల్పులు జరిగి 27 ఏళ్లు అవుతున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జీవితం పేదల కోసమే సాగిందన్నారు. రచయితగా, కవిగా, సామాజిక కార్యకర్తగా గద్దర్ ప్రజలకు సేవలు అందించారని అన్నారు. అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు సీఎల్.యాదగిరి మాట్లాడుతూ పేదల కోసమే గద్దర్ జీవించారని అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు అణగారిన ప్రజల హక్కుల పోరాట నాయకులు రాజయ్య, యాదులయ్య, బాలరాజ్, సీఎల్.కృష్ణ, రమేశ్, ఆనంద్, అశోక్, రాజు, ధనలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డి, శివశంకర్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.


ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణకు వినతిపత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య, తదితరులు

ఓయూ లైబ్రరీలో వసతులు మెరుగుపరచాలి

తార్నాక, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలోని అంబేద్కర్ మెయిన్ లైబ్రరీలో మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందరంగా నెల్లి సత్య మాట్లాడుతూ లైబ్రరీలో వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు సుమన్, అశ్విన్ పాల్గొన్నారు.

కార్యకర్తలే బీజేపీకి బలం : రామకృష్ణ

మారేడుపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే బలమని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం వార్డు 5లో అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి కార్యకర్తల బలం భారతీయ జనతా పార్టీకే ఉందన్నారు. అలాగే రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించి రాబోయే ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్ నుంచి 50 శాతానికి పైగా ఓట్లు సాధించే దిశగా కార్యాచరణ చేసేందుకు కార్యకర్తల నుంచి నాయకుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు పరుశురాం, అసెంబ్లీ కోకన్వీనర్ సతీష్‌కుమార్, బల్లప్ప పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించకొని శనివారం పికెట్ చైరస్తాలో కంటోన్మెంట్ బోర్డు బీజేపీ నాల్గవ వార్డు అధ్యక్షుడు రాజ్‌మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విజయానంద్, ఎన్.నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న చేనేత హస్తకళా ప్రదర్శన


చేనేత హస్తకళా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వస్త్రాలను ఆసక్తిగా పరిశీలిస్తున్న వినియోగదారులు

తార్నాక, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): నగర ప్రజలకు ఫ్యాషన్ వస్త్రాలను ఒకే వేదికపై అందించేందుకు కళా సిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో తార్నాకలోని ఐఐసిటీ స్టాఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన ఆదివారంతో ముగియనున్నట్లు ఎగ్జిబిషన్ నిర్వహకులు వికాస్‌జైన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి చేనేత హస్త కళాకారులంతా ఒకేచోట చేరి 50 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా చీరాల కుప్పడం, మంగళగిరి, టిష్యూ పట్టు చీరలు, బ్లాక్ ప్రింట్ సిల్క్ చీరలు, పోచంపల్లి, ఇక్కత్ డిజైన్ కుర్తీస్, బెంగాలీ కాటన్, ఉప్పాడ వెంకటగిరి, ధర్మవరం సిల్క్ శారీస్‌తో పాటు, హ్యాండీక్రాఫ్ట్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీస్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకుని చేనేత హస్తకళలను మరింత ప్రోత్సహించాలని కోరారు.

రామకృష్ణ మఠంలో వేసవి శిక్షణా శిబిరాలు

కవాడిగూడ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణ మఠానికి చెందిన వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీ సంస్కార్ 2024 పేరిట నాలుగో తరగతి నుంచి పదోతరగతి చదివే విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మఠం నిర్వాహకులు శనివారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. నాలుగో తరగతి నుంచి ఏడో తరగతి చదివే విద్యార్థులకు జరిగే శిక్షణా శిబిరాలు ఈనెల 29 నుంచి ప్రారంభమై మే 10న ముగుస్తాయని పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో సంబంధిత కోర్సు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు కోరారు. వివరాలకు వాట్సాప్ నెంబర్ 9177232696లో లేదా కార్యాలయంలో వివరాలు తెలుసుకోవాలని స్వామి బోధమయానంద తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి తీవ్రగాయాలు

● స్కూటీపై నుంచి కింద పడిపోవడంతో విరిగిన ఎడమ కాలు

అమీర్‌పేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఇంటర్వ్యూ కోసం మధురానగర్‌కు వెళ్లి తిరిగి బాజాజ్ ఎలాక్ట్రానిక్ షోరూం మీదుగా ఎస్ఆర్ నగర్ వైపు వెళ్లేందుకు స్కూటిపై యూటర్న్ తీసుకుంటున్న యువతిని, అతి వేగంగా మరో వాహనంపై వచ్చిన ఇద్దరు బాలురు ఢీకొట్టిన సంఘటనలో కింద పడిపోయిన యువతి ఎడమ కాలుపై నుంచి మరో వాహనం వెళ్లడంతో విరిగిపోయింది. ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐసీఐసీఐ బ్యాంక్ ముందు శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ రాజురాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లాకు చెందిన ప్రశాంతి(24) 5 నెలల క్రితం నగరానికి వచ్చి శివబాగ్ కాలనీలోని హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. శనివారం మధురానగర్‌లో ఇంటర్వ్యూలు ఉండడంతో ఉదయం 10గంటలకు స్కూటీపై వెళ్లి తిరిగి వస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ యువతిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. యువతిని ఢీ కొట్టిన మైనర్ల వాహనం కూడా కింద పడిపోవడంతో ఒకరు గాయపడగా, మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని ద్విచక్ర వాహనంతో పాటు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.


ప్రమాదంలో గాయపడ్డ యువతిని ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు

భక్తిశ్రద్ధలతో మహానగర సంకీర్తన


ట్యాంక్‌బండ్‌పై అన్నమాచార్య విగ్రహం వద్ద భక్తీ గీతాలు ఆలపిస్తున్న పద్మశ్రీ డాక్టర్ శోభారాజు తదితరులు

కవాడిగూడ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య సంకీర్తనలకు ప్రాచుర్యం కల్పించి ప్రతి ఒక్కరిలో భక్తి బావాన్ని పెంపొందించేందుకు తనవంతు వంతు కృషి చేస్తున్నట్లు పద్మశ్రీ డాక్టర్ శోభారాజు అన్నారు. 521వ అన్నమాచార్య ఆరాధన (అన్నమాచార్య వర్ధంతి) ఉత్సవాల్లో భాగంగా అన్నమాచార్య భావనావాహిని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం 6 గంటలకు చిక్కడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి నగర సంకీర్తన ప్రారంభమై ఉదయం 7గంటల వరకు ట్యాంక్‌బండ్‌పై ఉన్న అన్నమాచార్య విగ్రహం వరకు డాక్టర్ శోభారాజు శిష్య బృందంతో భక్తి గీతాలు ఆలపిస్తూ చేరుకున్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అన్నమాచార్య భక్తిగీతాలను ఆలపించారు. మహానగర సంకీర్తన ప్రతి సంవత్సరం శోభారాజు శిష్య బృందం నిర్వహిస్తోందన్నారు.

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన మేయర్

● బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల, కార్పొరేటర్లు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పార్టీ ఫిరాయింపుల చర్యలపై ఫోకస్ పెట్టిన మేయర్ ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు ఆరోపించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాలంలో తాగునీటి కష్టాలు, నాలాల పూడికతీత పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మల్కాజిగిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ఎన్నికల పేరుతో పనులు చేపట్టకుండా కొంత మంది జీహెచ్ఎంసీ అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జూన్ వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున నాలా పనుల్లో జాప్యం జరిగితే వర్షాకాలం ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశాలుంటాయన్నారు. కమిషనర్ స్పందించి ఎన్నికల కమిషన్ నుంచి అత్యవసర నాలా పనులకు అనుమతి తీసుకుని వెంటనే టెండర్లు పిలవాలని, మంజూరైన పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలేదని, సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు అడిగినా ఇవ్వడం లేదని అన్నారు. చేసిన పనుల్లో అవినీతి, అక్రమాలు బయటపడుతాయని అధికారులు వివరాలు బయటికి చెప్పడం లేదంటూ విమర్శించారు. సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ ఎన్నికల ముందు గత ఎమ్మెల్యేలు హడావిడిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని ఆ పనులు నేటికీ ప్రారంభం కాలేదని ఆరోపించారు. మూసాపేట కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ భాగ్యనగరంలో చెరువులు, నాలాలు కాపాడుకోకుంటే 2020లో వచ్చిన పరిస్థితులు మళ్లీ వస్తాయంటూ హెచ్చరించారు. చీకటి జీవోలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ ఎంఆర్‌పీఎస్ నాయకుడు కిషన్ మాదిగ

మాదిగలపై కాంగ్రెస్ వివక్ష

● ఎంఆర్‌పీఎస్ నాయకుడు కిషన్ మాదిగ

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గానికి జరుగనున్న ఉపఎన్నికలో మాదిగలకే ప్రధాన పార్టీలు టిక్కెట్టు కేటాయించాలని మాదిగ బలగం నుంచి మాదిగ సంఘాలు ఐక్యమై పోరాడుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మాల వ్యక్తి అయిన శ్రీగణేష్‌కు టిక్కెట్టు ఇచ్చి మాదిగలను విస్మరించి వివక్షత చూపిందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎంఆర్‌పీఎస్ నాయకుడు కిషన్ మాదిగ పేర్కొన్నారు. ఈక్రమంలో శనివారం డైమండ్ పాయింట్‌లోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కిషన్ మాదిగ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాలల కంటే మాదిగ సామాజికవర్గం ఓట్ల శాతమే ఎక్కువ ఉందన్నారు. అలాంటిది మాదిగలకు టికెట్ కేటాయించకుండా మాలలకు టికెట్ కేటాయించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుక కిషన్ మాదిగ, ఇటు గోపి, అజిత్ కల్యాణ్, దర్గ రవి మాదిగ, ఉప్పులేటి రాజేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.